بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 03.03.2023 (Telugu)**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం విజ్ఞానవంతమైన ఉపదేశముల ఆధారంగా పవిత్ర ఖుర్ఆన్ విశిష్టతలు, స్థాయి అంతస్తు, గొప్పతన వివరణ
## బంగ్లాదేశ్, పాకిస్తాన్, బుర్కీనాఫాసూ, అల్‌జజాయిర్ అహ్మదీయులకై దుఆ పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 03.03. 2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ۔ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ ۔ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ۔ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ ۔ اِیَّاکَ نَعۡبُدُ وَ اِیَّاکَ نَسۡتَعِیۡنُ ۔ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ ۔ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَ لَا الضَّآلِّیۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానము ప్రసాదించిరి లేదా తమ పుస్తకములు, ఉపదేశములలో ఈ విజ్ఞానమును అర్థము చేసుకొనుటకు, దానిని ఆచరించుటకు పద్ధతులను మనకు సూచించిరి. వాటిని నేను గత ఖుత్బాలలో ప్రస్తావించాను. వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్ మనకు ప్రసాదించిన విజ్ఞానము ద్వారనే మానవుడు దేవున్ని పొంది, గుర్తించే అవకాశమున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ఒక పద్యములో ఇట్లనిరి.

ఖుర్ఆన్ దేవుణ్ణి చూపించును, అది దైవ వ్యాఖ్యము
దీనిని విడిచిన యెడల తోట కాదెన్నడు పరిపూర్ణము

మనము ఈ విషయమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. మనము అల్లాహ్ తఆలా సామీప్యము, అతని ప్రీతిని పొందగోరినచో, మనము ఇహపరలోకమును అలంకరించు కోవాలని ఆశించినచో మనము ఈ విషయములను జ్ఞాపకముంచుకోవలెను. పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానమును సద్వినియోగం చేసుకొనుటకు అల్లాహ్ తఆలా పంపిన అవతారపురుషుని అవసరముండునని గుర్తుంచుకో వలెను. నేడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసులు హజ్రత్ మసీహ్

మౌవూద్ అలైహిస్సలాం గారే దైవ అవతారులు. వారు వివిధ కోణములలో చాలా లోతుగా పవిత్ర ఖుర్ఆన్‌ను వివరించారు. దాని జ్ఞానాందమును మనకు తెలియ పర్చినారు. వాటి ఆధారంగా నేను గత రెండు ఖుత్బాలను ప్రసంగించాను. ఈ అంశము ఇంకా కొనసాగుతుంది. దీని గురించి ఇంకా చాలా విషయములు మిగిలి వున్నాయి. నేడు కూడ అదే అంశమును కొనసాగిస్తు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆధారంగా పవిత్ర ఖుర్ఆన్ విశిష్టతలు, స్థాయి, అంతస్తు, ప్రాముఖ్యతను ప్రస్తావింతును.

ఖుర్ఆన్ దేవుని వ్యాఖ్యమని తెలుపుతు లాలా భీమ్ సేన్ పేరున ఒక ఉత్తరము వ్రాస్తు వారు అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. గత కొద్ది రోజుల క్రితం లేఖ్రామ్ నామము గల ఆరియా బ్రహ్మణుడు నా వద్దకు వచ్చి ఇట్లనెను. వేదాలు దేవుని వాఖ్యములు. వారు అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. నేను పవిత్ర ఖుర్ఆన్‌ను దేవుని వ్యాఖ్యముగా భావిస్తాను. ఎందుకనగా ఇందులో అన్యారాధన బోధన లేదు. మరో ఇతర అపవిత్ర బోధన కూడ లేదు. దీనిని అనుసరించినచో సజీవమైన దేవుని ముఖము కనిపించును. మహిమలు అవిష్కృతమగును. అందుకే దేవుని వ్యాఖ్యమగుటకు అన్యారాధనరహిత బోధన కలిగివుండుట అనివార్యము. దానిని పాటించినచో దేవుని ముఖము కనిపించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్ఆన్ నాలుగు విశిష్టతలు, కారణములు, మార్గములను సూచించారు. ఆ మార్గములు ఏమిటి. మొదటిది ఒక కర్త వుండవలెను. అనగా దానిని చేయువాడొకడు వుండవలెను. ఇందుకు గల కారణాలు ఏమిటి. రెండవది బాహ్య మరియు ఆచరించుటకు కారణములు వుండవలెను. ఆవేమిటి. ప్రత్యక్ష రూపము అనగా దీని బాహ్య ప్రయోజనమేమటి. దీనికి గల ముఖ్య ఉద్ధేశమేమిటి. అనగా వీటన్నిటికి గల ప్రాథమిక కారణము, లక్ష్యము ఏమిటి. కర్త గురించి ఇట్లు తెలుపబడెను. **అలిఫ్ లామ్ మీమ్.** అనగా **అనల్లాహు ఆలము**, నేను దేవుణ్ణి సర్వజ్ఞుడను. బాహ్య కారణమేమిటి. **జాలికల్ కితాబు.** అనగా అందరికంటే

ఎక్కువ తెలిసిన దేవుణి తరపున ఈ గ్రంథము అవతరించబడినది. దీనిని ఆచరించినచో నిజమైన ప్రయోజనములు కలుగును. మూడవ కారణము దీని ప్రత్యక్ష రూపమేమిటి. ఈ గ్రంథ ప్రత్యేకత, విశిష్టత ఏమిటనగా ఇందులో ఎలాంటి సందేహము, సంశయము లేదు. బోధించిన విషయమును గట్టిగా, ప్రకటించిన ప్రకటనను నిదర్శనములు, సాక్ష్యములతో ప్రకటించెను. ఈ గ్రంథ ముఖ్య లక్ష్యము **హుదల్లిల్ ముత్తఖీన్** అనగా ఈ గ్రంథ ఉద్దేశము మార్గదర్శకులకు సన్మార్గము చూపును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం నామమాత్రపు ఉలమాలు పవిత్ర ఖుర్‌ఆన్ నిరుపమాణ బోధనను ఏ విధంగా ప్రవేశపెట్టుతున్నారనగా వ్యతిరేకులకు తిరగి దానిని విమర్శించే అవకాశములు లభిస్తున్నాయి. మనలో నిష్టాపరతను కల్పించుకొంటూ ఈ బోధన ప్రత్యేకతలను తమ మాటలు, చేతలతో అహ్మదీయులమైన మనము నిరూపించవలసిన అవసరమున్నది. అన్ని రోగాలకు ఔషధము పవిత్ర ఖుర్‌ఆన్ అని ప్రపంచానికి తెలియపర్చండి. నిష్టాపరతను పాటిస్తు, దాని బోధనను అచరించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

ఖుత్బా ముగింపులో హుజూరె అన్వర్ బంగ్లాదేశ్, పాకిస్తాన్, బుర్కీనాఫాసూ, అల్‌జజాయిర్ అహ్మదీయుల కొరకు దుఆ పిలుపు ఇచ్చిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి.

ఇప్పుడు నేను దుఆ కొరకు పిలుపు ఇవ్వదలచితిని. బంగ్లాదేశ్‌లో నేడు వార్షిక సభ జరుగుతుంది. నేడే వారి మొదటి రోజు. కాని అక్కడ వ్యతిరేకులు సభా ప్రాంగణముపై దాడి చేసిరి. చాలా మంది గాయాలపాలైనారు. ఇప్పటి వరకు అందిన వార్తల ప్రకారము వారు దాడి చేసినందున కొందరికి గాయలైనాయి. ఆ ప్రాంతములోని అహ్మదీయుల ఇండ్లకు నిప్పంటిస్తున్నారు. జరిగిన మొత్తం నష్టమును ఇంకా అంచనా వేయలేదు. అల్లాహ్ తఆలా అహ్మదీయులను వ్యతిరేకుల దాడి నుండి రక్షించుగాక! వారిని శిక్షించుటకు తగిన ఏర్పాట్లు చేయుగాక! వారికి మార్గదర్శనము లభించాలని దుఆ మాత్రము నోటికి రావడం లేదు. **అల్లాహుమ్మ మజ్జిఖ్‌హుమ్ కుల్ల ముమజ్జఖిన్ వసహ్హిఖ్‌హుమ్ తస్‌హీఖా** (అనగా ఓ అల్లాహ్! వ్యతిరేకులను ముక్కలు ముక్కలుగా

నరికి వేయుము.) అనే దుఆ మాత్రమే నోటి నుండి వెలువడుతుంది, మనసు నుండి వెలువడుతుంది.

ఇదే విధంగా పాకిస్తాన్ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా అక్కడ అహ్మదీయుల పరిస్థితులను చక్కదిద్దుగాక! ఇదే విధంగా అల్‌జజాయిర్ లోని అహ్మదీయులపై కొన్ని ప్రాంతములలో వాజ్యములు మోపబడినవి. వారి కొరకు కూడ దుఆ చేయండి. ప్రతి చోట అల్లాహ్ తఆలా అహ్మదీయులను రక్షించుగాక!

నేను చెప్పినట్లు మీరు సభ నిర్వహించుకోండి మేము పూర్తి రక్షణ ఏర్పాట్లు చేస్తాము, మీరు చింతించకండని బంగ్లాదేశ్‌లో అధికారులు చెప్పి వుండిరి. కాని అల్లరిమూకలు, ఉగ్రవాదులు, కఠినులు తమ బలగాలను తీసుకొని వచ్చినప్పుడు పోలీసులు ప్రేక్షకుల వలె చూస్తుండి పోయిరి. వారెలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదు. ఏది ఏమైనప్పటికి మనము అల్లాహ్ తఆలానే ఆశ్రయించవలెను, అల్లాహ్ తఆలాతోనే సహాయము ఆశించవలెను. అల్లాహ్ తఆలా మన ఈ సోదరుల కష్టములను దూరము చేయుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ اَنْ لَّا اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ ،
عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ
لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*